31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శనివారం 18 అక్టోబర్ 2025 | పేజీలు : 8

## ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలి

### జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వరి ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు, గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలన్నారు. కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కాంబ చేయాలని ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన -2లో



# ఇది లొంగుబాటు కాదు సాయుధ పోరాటానికి స్వస్తి!

**-ఉద్యమ పంథా కొనసాగిస్తాం**

**-ఛత్తీస్ ఘడ్ ప్రభుత్వానికి ఆయుధాలు అప్పగించిన మావోయిస్టులు**

**-దిగజారిపోలేదు,లొంగు బాటుగా చూడొద్దు : ఆశన్న స్పష్టం**

**చురకలు,చీఫ్ రిపోర్టర్, అక్టోబర్, 17 :** ఈ దేశ ప్రజలు సాయుధ పోరాటానికి సిద్ధంగా లేరని దీనిని గ్రహించాము.సాయుధ పోరాటం విరమణగా ఆయుధాలు మాత్రమే విడిచాము.. తమ సిద్ధాంతం వదులుకో లేదు. శాంతి యుత ఉద్యమంలో భాగంగా ప్రజల కోసం వారిని కలుపు కొని ఉద్యమ కొనసాగిస్తామని మావోయిస్టు నేత ఆశన్న అలియాస్ తక్కళ్లపల్లి వాసుదేవరావు స్పష్టం చేశారు.అభుజ్ మ డ్ లో తన వెంట 208 మంది నక్సల్స్ తో కలిసి బయటకు వచ్చారు.తమ నిర్ణయాన్ని లొంగుబాటు గా చూడొద్దని విన్న వించారు.ముందు సజీవంగా ఉండేందుకు సహచరులంతా అరణ్యంలో ఉన్న వారంతా జనజీవనంలోకి రావాలని మావోయిస్టు అగ్ర నేత ఆశన్న పిలుపు నిచ్చారు. దేశ చరిత్రలో ఇదే అతిపెద్ద లొంగుబాటుగా మారిందని పోలీసులు అభివర్ణించారు .శుక్రవారం ఛత్తీస్ ఘడ్ లో ప్రభుత్వ పెద్దల సమక్షంలో తాము ఆయుధాలు మాత్రమే విడిచామని ప్రజల కోసం పోరాటం ఆగదు అని మావోయిస్టు అగ్రనేత ఆశన్న అలియాస్ తక్కల్లపల్లి వాసుదేవారావు తెలిపారు, సుదీర్ఘ సాయుధ పోరాటం వీడి దేశ చరిత్రలోనే తొలిసారిగా 208 సహచర మావోయిస్టు ఉద్యమకారులతో లొంగిపోవడం గమనార్హం .లొంగిపోయే ముందు తన సహచరులతో ఎందుకు జనజీవన స్రవంతిలో ఎందుకు కలుస్తున్నాము చివరి ప్రసంగం ద్వారా సుదీర్ఘంగా ప్రసంగించారు.తమ ప్రాణాలను రక్షించుకోవడం కోసమే జనజీవన స్రవంతిలోకి వస్తున్నాం... అంతేకాని తాము లొంగిపోవడం లేదని మావోయిస్ట్ కీలక నేత ఆశన్న స్పష్టం చేశారు. అత్యవసర స్థితిలో తాము ఆయుధాలు -2లో





## పిల్లలలో పోషణ లోపం నివారణకు పటిష్ఠ చర్యలు

**-శుక్రవారం సభలో ప్రభుత్వ సేవల పర్యవేక్షణ**

**-జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 17 :** పిల్లలలో లోప పోషణ నివారణకు ఐసిడిఎస్, ఆరోగ్య శాఖ ద్వారా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నామని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు.గంగాధర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పోషణ మాసం, శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి మాట్లాడుతూ శుక్రవారం సభలో భాగంగా ప్రతి శుక్రవారం ప్రభుత్వ పాఠశాల, ఆరోగ్య కేంద్రం అంగన్వాడీ సేవలను పర్యవేక్షిస్తామని తెలిపారు. శుక్రవారం సభలో మహిళలకు ఆరోగ్య పరీక్షలు, ఉచితంగా మందులు అందజేస్తున్నామని అన్నారు. మహిళల్లో రక్తహీనతను గుర్తించి వారికి ఐరన్ మాత్రలు అందించడం, సరైన పోషకాహారం సూచించడం ద్వారా జిల్లాలో రక్తహీనత గుర్తించిన మహిళల్లో 35 శాతం వరకు సాధారణ స్థితికి చేరుకున్నారని తెలిపారు. శుక్రవారం సభలో ప్రభుత్వ పథకాల సద్వినియోగంపై అవగాహన కల్పిస్తున్నామని, ప్రభుత్వాసుపత్రిలో వైద్య సేవల గురించి తెలియజేస్తున్నామని అన్నారు. అంగన్వాడీలో పిల్లల చదువుపైనే మాత్రమే కాకుండా వారి పోషణ ఆరోగ్యం విషయంలో శ్రద్ధ చూపుతారని అన్నారు. పిల్లల బరువు ఎత్తులను పర్యవేక్షిస్తూ, పోషణ లోపం లేకుండా చూస్తామని అన్నారు. అవసరమైన పిల్లలను ఎన్ఆర్సి సెంటర్ కు రిఫర్ చేసి సాధారణ బరువుకు తీసుకువస్తామని తెలిపారు. పాఠశాలలు, అంగన్వాడీల్లో విటమిన్ గార్డెన్ల ద్వారా కూరగాయల సేద్యం చేస్తూ వాటిని మధ్యాహ్న భోజనంలో వినియోగిస్తున్నామని అన్నారు. కిషోర బాలికలకు రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని తెలిపారు. గర్భిణీలతోపాటు బాలింతలు కూడా ఐరన్ -2లో

### అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో

## క్రియేటివ్ గెలాక్సీని ప్రారంభించిన కలెక్టర్




**చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 17 :** విద్యార్థులకు ప్రాథమిక దశ నుండి సృజనాత్మకంగా పోటీ తత్వాన్ని పెంపొందించాలని గౌరవ కరీంనగర్ జిల్లా కలెక్టర్ మరియు మెజిస్ట్రేట్ పమేలా సత్పతి, అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డా.వి.నరేందర్ రెడ్డి తో కలిసి స్థానిక వావిలాలపల్లిలోని అల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రాంగణంలో నర్సరీ నుండి రెండో తరగతి విద్యార్థులచే అద్భుతంగా ఏర్పాటు చేసినటువంటి "క్రియేటివ్ గెలాక్సీ" పేరుతో ప్రదర్శన కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు తరగతి గదిలోని విషయాలను చాలా విశ్లేషణాత్మకంగా సమగ్రంగా తెలిఐనట్లైతే వారిలో సృజనాత్మకత పెరుగుతుందని మరియు ఆ సుజనాత్మకత ద్వారా నూతన విషయాలను తెలుసుకునేటువంటి అవకాశం ఉంటుందని వారు గుర్తు చేశారు. ఉపాధ్యాయులు బోధిస్తున్నటువంటి విషయాలు విద్యార్థులు క్రమం తప్పకుండా సాధన చేసినట్లయితే అన్ని రంగాలలో విజయం సాధిస్తారని చెప్పడంలో ఎటువంటి సందేహం లేదని చెప్పారు. తల్లిదండ్రులు సైతం ప్రాథమిక దశ నుండే విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యను అందించడం ద్వారా చదువు పట్ల ఆసక్తితో పాటు విషయాలు నేర్చుకోవడానికి ఉత్సాహాన్ని చూపుతారని సూచించారు.అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో నరేందర్ రెడ్డి గారి సారథ్యంలో విద్యార్థులకు అత్యుత్తమ ప్రమాణాలతో నాణ్యతమైన విద్యను అందించడం కరీంనగర్ జిల్లాకే గర్వకారణమని వారిని కొనియాడారు. అదేవిధంగా విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయడానికి అహర్నిశలు కృషి చేస్తున్న ఉపాధ్యాయ బృందాన్ని ప్రత్యేకంగా అభినందించారు. విద్యాసంస్థల అధినేత -2లో

## ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలి

**మొదటి పేజీ తరువాయి...**వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బందిని నియమించుకోవాలన్నారు. 2025 వానాకాలం సీజన్లో ధాన్యం నగదు, బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్లో మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాలో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పనపై చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు క్రమ పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోళ్లు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అల్ఫోర్స్ టైనీటాట్స్‌లో క్రియేటివ్ గెలాక్సీని ప్రారంభించిన కలెక్టర్

**మొదటి పేజీ తరువాయి...**డా.వి. నరేందర్ రెడ్డి గారు మాట్లాడుతూ విద్యార్థులకు ప్రాథమిక దశ నుండే అన్ని విషయాలను పట్ల ప్రత్యక్ష మరియు పరోక్ష విధానాల ద్వారా అవగాహన కల్పిస్తున్నామని మరియు వివిధ కార్యక్రమాలను నిర్వహిస్తూ వారిలో నేర్చుకునే ప్రక్రియను పెంపొందిస్తున్నామని చెప్పారు. వార్షిక ప్రణాళికలో భాగంగా విద్యార్థులకు అనేక విషయాలను సరళమైన పద్ధతిలో నేర్పించడానికి అనేక కార్యక్రమాలను నిర్వహిస్తూ వారికి విషయ పరిజ్ఞానాన్ని పెంపొందిస్తున్నామని చెప్పారు.ప్రదర్శనలో భాగంగా వివిధ తరగతి గదులను వివిధ రకాల వస్తువులతో చాలా చక్కగా అలంకరించారు విద్యార్థులు ప్రదర్శించినటువంటి పలు విషయాలు ఆలోచింపచేసాయి. కూరగాయలు కూరలు పెంచే విధానం, ప్రకృతిని కాలుష్యం పొరల నుండి కాపాడడం, వివిధ కులవృత్తులు, జాతీయ పండుగలు, దేశంలోని వివిధ రాష్ట్రాల గురించి చాలా చక్కగా వర్ణించారు.కార్యక్రమాన్ని తిలకించిన తల్లిదండ్రులు యజమాన్యానికి ధన్యవాదాలు తెలియజేస్తూ భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలకు చేయూతనిస్తామని హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు విద్యార్థులు పాల్గొన్నారు.

## మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘన పై కొరడా

**- కరీంనగర్ పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

చురకలు ప్రతినిధి కరీంనగర్ అక్టోబర్ 17 కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో మోటార్ వెహికల్ యాక్ట్ నిబంధనల ఉల్లంఘనలకు పాల్పడుతున్న వారిపై ఉక్కుపాదం మోపడానికి పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం ప్రత్యేక దృష్టి సారించారు. మోటారు వాహనాల చట్టం నిబంధనల అమలును మరింత కఠినతరం చేయాలని అధికారులను ఆదేశిస్తూ, పెండింగ్‌లో ఉన్న చలాన్ల వసూలుకు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు.ఇప్పటికే కమీషనరేట్ వ్యాప్తంగా గుర్తించబడిన టాప్ 301 మంది ఉల్లంఘనదారులు వారి జరిమానాలు – 64, 39, 715 రూపాయలుకమీషనరేట్ వ్యాప్తంగా అక్టోబర్ 17వ తేదీ నాటికి, మోటారు వాహనాల చట్టం ఉల్లంఘనలకు అధిక సార్లు పాల్పడి, జరిమానాలు విధించబడి తప్పించుకు తిరుగుతున్న 301 మందిని గుర్తించినట్లు పోలీసు కమీషనర్ తెలిపారు. వీరిలో 100 మరియు అంతకంటే ఎక్కువగా పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 60గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం 21,83,875రూపాయలు. 60 నుండి 100 వరకు పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు 241గా గుర్తించగా వాటి జరిమానా మొత్తం42,55,840 రూపాయలు. టాప్ 301 మంది ఉల్లంఘనదారులు అందరూ మొత్తంగా వారి జరిమానాలు – ? 64,39,715 రూపాయలువీరందరూ ఒక్కొక్కరు తమ వాహనాలపై 50 మరియు అంతకంటే ఎక్కువ పెండింగ్ చలాన్లను కలిగి ఉండడం ఆశ్చర్యకరం అన్నారు.పెండింగ్ చలాన్లను వసూలు చేసేందుకు కమీషనరేట్ వ్యాప్తంగా ప్రత్యేక బృందాలు తక్షణమే రంగంలోకి దిగాలని సీపీ ఆదేశించారు. కమిషనరేట్ పరిధిలో పెండింగ్ చలాన్లు కలిగిన వాహనాలు, వాహనదారులు లేకుండా చూడాలని, ఈ విషయంలో కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ రాష్ట్రానికే ఆదర్శంగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ లక్ష్యాన్ని సాధించడానికి యంత్రాంగం కృషి చేయాలని కోరారు.పెండింగ్ చలాన్లు కలిగిన వాహనదారులు వాటిని తక్షణమే చెల్లించాలని సీపీ గౌష్ ఆలం హెచ్చరించారు.

# ఇది లొంగుబాటు కాదు, సాయుధ పోరాటానికి స్వస్తి.!

**మొదటి పేజీ తరువాయి...** వీడుతున్నామని. అదే సమయంలో తమ ఉద్యమ పంథాను మాత్రం మార్చుకోబోమని తేల్చిచెప్పారు. బీజాపూర్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న ఛత్తీస్ గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట శుక్రవారం లొంగిపోయారు.ఆశన్న స్వస్థలం ములుగు జిల్లా వెంకటా పూర్ మండలంలోని నర్సింగాపూర్ గ్రామం. ప్రస్తుతం ఆయన వయసు 60 ఏళ్లపైనే. 40 ఏళ్ల క్రితం పీపుల్స్ వార్ ఉద్యమం వైపు ఆకర్షితులయ్యారు. వాసుదేవరావు 1 నుంచి 5వ తరగతి వరకు లక్ష్మీదేవిపేట ప్రభుత్వ పాఠశాలలో చదివారు. హనుమకొండ మండలం కాజీపేటలోని ఫాతిమా స్కూల్లో సెకండరీ విద్య పూర్తి చేశారు.కాకతీయ వర్సిటీలో డిగ్రీ చదువుతూ ఆర్ఎస్ యూకి నాయకత్వం వచించారు. అనంత రం జరిగిన పరిణామాల నేపథ్యంలో ఆశన్న 25 ఏళ్ల వయసులో అజ్ఞాతంలోకి వెళ్లారు." బైరంగూడా అడవుల్లో దేశాబ్దాలుగా అందర్ గ్రౌండ్గా జీవనం కొనసాగిస్తూ వచ్చారు. 2003లో చంద్రబాబుపై అలిపిరిలో జరిగిన దాడి, మాజీ మంత్రి మాధవరెడ్డి, ఐపిఎస్ అధికారి ఉమేశ్ చంద్ర హత్యలకు ప్రధాన సూత్రధారిగా ఆయనకు పేరుంది.తమ ప్రాణాలను రక్షించుకోవడం కోసమే జనజీవన స్రవంతిలోకి వస్తున్నాం.. అని తెలిపారు, బీజాపూర్ మావోయిస్టు కేంద్ర కమిటీ సభ్యుడిగా ఉన్న ఆశన్న ఛత్తీస్ గఢ్ సీఎం విష్ణుదేవ్ సాయ్ ఎదుట శుక్రవారం లొంగిపోయారు.జగదల్పూర్ జరిగిన కార్యక్రమంలో 208 మావోయిస్టులతో కలిసి ఆయన ఆయుధాలు అప్పగించారు. మొత్తం 153 తుపాకులు అప్పగించారు. లొంగిపోయినవాళ్లలో 110 మంది మహిళా మావోయిస్టులు ఉండడం గమనార్హం. లొంగుబాటు నేపథ్యంలో ఆశన్న సహచరులను ఉద్దేశించి చివరి ప్రసంగం చేశారు. తప్పని సరి పరిస్థితుల్లో ఆయుధాలను వదిలిపెడుతున్నాం అని, ప్రస్తుత పరిస్థితుల్లో పార్టీలో ఉండలేమన్నారు. 'ఎవరికి వారే తమ రక్షణ కోసం ఇప్పుడు పోరాటం చేసుకోవాలి. ఆయుధాలను వదిలిపెడుతున్నాం తప్ప తమ పంథాలు మర్చిపోము. జనజీవన స్రవంతిలో కలిసి పోయి ప్రజల కోసం పోరాటం చేస్తాం. సహచరులందరూ ఎక్కడ వారు అక్కడ లొంగిపోవడం మంచిది. ఎవరైనా లొంగిపోవాలను కుంటే నన్ను కాంటాక్ట్ చేయండి. ఇది లొంగుబాటు కాదు.. జనజీవన స్రవంతిలో కలుస్తున్నామని ప్రభుత్వం ఒప్పుకుంది. ప్రభుత్వం ఇచ్చిన మాట వరకే జనజీవ స్రవంతిలో కలుస్తున్నాం. ఉద్యమంలో ఎంతోమంది అమరులైనారు వారందరికీ జోహార్లు' అని ఆశన్న పేర్కొన్నారు.

**లొంగుబాటలో బండి ప్రకాష్...**

విశ్వసనీయ సమాచారం ప్రకారం మావోయిస్ట్ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యుడు బండి ప్రకాష్ తెలంగాణ డిజిపి ముందు లొంగిపోతున్నట్లు సమాచారం

బండి ప్రకాశ్ అలియాస్ ప్రభాత్.

అశోక్, క్రాంతి.. స్వస్థలం మ%శీ%చిర్యాల జిల్లా మందమర్రి, ప్రకాశ్ తండ్రి సింగరేణి కార్మికుడు. 198284 మధ్య గోటు ద విలేజెస్ ఉద్యమం ద్వారా రాడికల్ సూడెంట్స్ నియన్ (ఆర్ ఎస్ యు) తరఫున పోరాడారు. ఆపై మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడిగా ఎదిగాడు. అయితే అనారోగ్య కార ణాలతో ఆయన లొంగిపోవడానికి సిద్ధపడినట్లు తెలుస్తోంది. అన్నీ సవ్యంగా జరిగితే.. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి లేదా డీజీపీ లేకుంటే స్థానిక పోలీసుల ఎదుట బండి ప్రకాశ్ పోతునట్లు విశ్వసనీయంగా సమాచారం.

# పిల్లలలో పోషణ లోపం నివారణకు పటిష్ట చర్యలు

**మొదటి పేజీ తరువాయి...** మాత్రలు తీసుకోవా లని సూచించారు. ఆరోగ్య మహిళా కార్యక్రమం ద్వారా 45 రకాల ఉచిత వైద్య పరీక్షలు నిర్వహిస్తున్నామని, మహిళలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. బీపీ, షుగర్ వంటి వ్యాధులకు అన్ని మందులు ప్రభుత్వాసుపత్రిలో ఉచితంగా లభిస్తాయని తెలిపారు. ప్రభుత్వ సరఫరాలో నాణ్యత ఉంటుందని అన్నారు.చొప్పదండి శాసన సభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ మహిళలు కుటుంబ సభ్యుల ఆరోగ్యం పోషణపై మాత్రమే శ్రద్ధ పెడుతూ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోవడంలేదని అన్నారు. మహిళల సంక్షేమం, ఆరోగ్యం గురించి జిల్లా కలెక్టర్ ఆలోచించి శుక్రవారం సభ కార్యక్రమం నిర్వహించడం అభినందనీయమని అన్నారు. జిల్లాలో వినూత్న కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వ పాఠశాలలు, ఆసుపత్రుల బలోపేతానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా రాష్ట్రప్రభుత్వం మహిళా సంక్షేమానికి కట్టుబడి అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. మహిళలు చేస్తోందనిఆర్థిక సాధికారత సాధిస్తేనే రాష్ట్రం అభివృద్ధి రాష్ట్రం చెందుతుందన్న ముఖ్యమంత్రి సంకల్పంతో ప్రభుత్వం ముందుకు వెళుతోందని తెలిపారు. సంక్షేమ పథకాలు కొనసాగిస్తూనే మరిన్ని కార్యక్రమాలతో ముందుకు వెళతామని తెలిపారు. చొప్పదండి నియోజకవర్గంలో అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందేలా చూస్తానని పేర్కొన్నారు.ఈ సందర్భంగా వ్యాసరచన పోటీల్లో గెలు పొందిన విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేశారు. గర్భిణీలకు సీమం తాలు, అన్నప్రాసన కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థులు పలు రకాల సాం ప్రదాయ ఆటలు ఆడారు.ఈ కార్యక్రమంలో గంగాధర తహసీల్దార్ అంబటి రజిత, ఎంపిడిఓ రాము, సిడిపిఓ నర్సింగరాణి, ఎంఈఓ ప్రభాకర్ రావు, ఐసీడిఎస్ సూపర్వైజర్ సుధారాణి పాల్గొన్నారు.

# శీలం వేణు ఇంట్లో .. ఘనంగా సత్యనారాయణ స్వామి వ్రతం





**కోరుట్ల, అక్టోబర్ 17 (చురకలు ప్రతినిధి):** కోరుట్ల మాజీ మున్సిపల్ చైర్మన్ శీలం వేణు ఇంట్లో గురువారం సాయంత్రం శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య స్వామివారి విగ్రహానికి అర్చనలు, పూజలు, కథా పారాయణం నిర్వహించారు. కార్యక్రమానికి పట్టణానికి చెందిన రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు, ప్రముఖులు హాజరై ప్రత్యేక పూజలు చేశారు. భగవంతుడి కృపతో సమాజంలో సౌఖ్యసంపదలు, శాంతి, అభివృద్ధి కలగాలని అందరూ ప్రార్థించారు.

**సత్యనారాయణ వ్రతం ప్రాశస్త్యం**

హిందూ సనాతన సంప్రదాయంలో శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతం అత్యంత పుణ్యకరమైనది. విశ్వాసంతో ఈ వ్రతాన్ని ఆచరిస్తే సకల మనోకామనాలు నెరవేరుతాయని పురాణాలు చెబుతున్నాయి. శ్రీమద్వ్యాస మహర్షి ద్వారా ప్రారంభమైన ఈ వ్రతం కాలక్రమంలో ప్రతి ఇంటికి చేరింది. వ్రత సమయంలో పంచామృతాభిషేకం, పూజా పదార్థాలతో అర్చన, వ్రతకథా శ్రవణం నిర్వహించడం ద్వారా కుటుంబ సౌఖ్యం, ఆరోగ్యం, ఐశ్వర్యం లభిస్తాయని నమ్మకం ఉంది.

**పూజా వైభవం - భక్తుల హర్షం**

శీలం వేణు కుటుంబ సభ్యులు వ్రతకార్యక్రమాన్ని సత్కారంగా నిర్వహించారు. పూజ అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేయగా, పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని హారతులు ఇచ్చారు. కార్యక్రమంలో పట్టణ ప్రముఖులు, స్నేహితులు, బంధువులు, లయన్స్ క్లబ్ సభ్యులు తదితరులు హాజరై శీలం వేణు కుటుంబానికి శుభాకాంక్షలు తెలిపారు.

# ప్రణాళికాబద్ధంగా వరి ధాన్యం కొనుగోళ్లకు చర్యలు తీసుకోవాలి

**-జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్**




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లాలో వరి కోతలు ప్రణాళికాబద్ధంగా జరిగేలా సంబంధిత అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ వరి ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సకాలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లాలో ప్రారంభించాలని, ప్రతి కొనుగోలు కేంద్రం వద్ద అవసరమైన మేరకు టార్పాలిన్ కవర్లు,గన్ని బ్యాగుల, వెయింగ్ యంత్రాలు, తేమ యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు, ఇతర సామాగ్రి సిద్ధం చేసుకోవాలని, కొనుగోలు సిబ్బందికి అవసరమైన మేరకు శిక్షణ అందించాలన్నారు.కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు కాంట చేయాలని ఎదురుచూసే పరిస్థితి రాకుండా చూడాలన్నారు.ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే వివరాలు ట్యాబ్ ఎంట్రీ జరిగేలా సిబ్బందిని నియమించుకోవా లన్నారు. 2025 వానాకాలం సీజన్లో ధాన్యం నగదు, బోనస్ నగదు 48 నుంచి 72 గంటల లోగా రైతులకు ఖాతాలలో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని తెలిపారు. గత సీజన్ అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ప్రస్తుత సీజన్లో మరింత మెరుగ్గా ధాన్యం కొనుగోళ్లు చేసేందుకు ఏర్పాట్లు చేయాలన్నారు. వ్యవసాయ శాఖతో సమన్వయం చేసుకుంటూ జిల్లాలో కొనుగోలు కేంద్రాలను వరి కోతల కంటే ముందుగానే ప్రారంభించాలన్నారు. దీపావళి తర్వాత వరి కోతలు వేగం కానున్న నేపథ్యంలో జిల్లాలో గన్ని బ్యాగుల, ధాన్యం రవాణా ఏర్పాట్లు, ధాన్యం సెంటర్లలో ఇన్ ఫ్రా సౌకర్యాల కల్పనపై చర్యలు తీసుకోవాలన్నారు. ధాన్యం కొనుగోళ్లు క్రమ పద్ధతిలో జరిగేలా ఏర్పాట్లు చేసి సన్నద్ధంగా ఉండాలన్నారు. సన్న రకం, దొడ్డు రకం ధాన్యం కొనుగోళ్లకు వేర్వేరు కేంద్రాలు ఏర్పాటు చేయాలని, ఒకే చోట కొనుగోళ్లు చేస్తే రైతులకు స్పష్టంగా తెలిసేలా ప్రత్యేక కౌంటర్లు పెట్టాలని, సన్న రకం, దొడ్డు రకం ధాన్యాన్ని వేర్వేరుగా రవాణా చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ బి.ఎస్ లత, శిక్షణ డిప్యూటీ కలెక్టర్ కన్నం హరిణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి రఘువరన్, డిసివో మనోజ్ కుమార్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి భాస్కర్, జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి జితేంద్ర రెడ్డి, డిఎం జితేంద్ర ప్రసాద్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యం

**-టిపిసిసి ఆర్గనైజర్, అబ్జర్వర్ జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్**



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17 :** పార్టీ సంస్థాగత నిర్మాణాన్ని బలోపేతం చేయడమే లక్ష్యమని టిపిసిసి ఆర్గనైజర్, అబ్జర్వర్ జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం బెల్లంపల్లి జిల్లా కేంద్రంలో మారుతి గార్డెన్స్ కాంగ్రెస్ పార్టీ "సంఘటన్ శ్రీజన్ అభియాన్" కార్యక్రమం ఏఐసీసీ పరిశీలకుడు డా నరేష్ కుమార్,టిపిసిసి ఆర్గనైజర్ , అబ్జర్వర్ జగిత్యాల తాజా మాజీ మున్సిపల్ చైర్ పర్సన్ అడువల జ్యోతి లక్ష్మణ్ నిర్వహించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి గ్రామంలో జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ యొక్క ఉనికిని బలపరిచేందుకు బూత్ కమిటీలు ఏర్పాటు చేయడం,కార్యకర్తలను సమన్వయం చేయడం,ప్రజలతో సన్నిహిత సంబంధాలు నెలకొల్పడం వంటి అంశాలపై చర్చ జరిగిందన్నారు. జిల్లా కాంగ్రెస్ కమిటీలను మరింత సమర్థవంతంగా,బాధ్యతాయుతంగా తీర్చిదిద్దడం,కార్యకర్తలతో సమన్వయం పెంచడం,పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడం ఈ అభియాన్ ప్రధాన ఉద్దేశమని తెలిపారు.నాయకత్వ మార్పుతో పాటు ప్రతి కార్యకర్తకు బాధ్యతాభారాన్ని పెంపొందించడమే కాంగ్రెస్ లక్ష్యమని అన్నారు. పార్టీ ఆలోచనలను గ్రామ స్థాయి వరకు తీసుకెళ్లేందుకు, మహిళలకు మరింత అవకాశాలు కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని, కాంగ్రెస్ పార్టీ ప్రజల ఆశలను నెరవేర్చగల ఏకైక శక్తిగా ఉన్నదని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పీసీసీ అబ్జర్వర్ డాక్టర్ పులి అనిల్ కుమార్,పీసీసీ అబ్జర్వర్ కోఆర్డినేటర్ శ్రీనివాస్, జి సిసి చైర్మన్ కోట్నాక తిరుపతి, బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ ,ఎమ్మెల్సీ దండే విటల్, మాజీ ఎమ్మెల్సీ పురాణం సతీష్, పిసిసి మెంబర్ నూకల రమేష్,పీసీసీ మెంబర్ కొండ శేఖర్, జిల్లా యూత్ అధ్యక్షులు అనిల్,జిల్లా మహిళా అధ్యక్షులు పెంట రజిత,ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు రామగిరి బానేష్,ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షులు ఆదర్శ్ వర్ధన్ రాజు,జిల్లా అధికార ప్రతినిధి బియాల తిరుపతి, సిరిపురం రాజేష్,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తూముల నరేష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పూదరి తిరుపతి, లక్షట్ పేట్ టౌన్ సెక్రెటరీ ఎండి ఆరిఫ్, పట్టణ బ్లాక్ అధ్యక్షులు నతిమేల రాజు, మండల అధ్యక్షులు వంగిలి రమేష్, తోట రవి, వెంకటేశ్వర్లు,ఆర్టిఏ మెంబర్ ఆపతి శ్రీనివాస్,ఏయం.సి మంచిర్యాల్ పత్యాల పద్మ,ఏ,యం,సి లక్షట్ పేట్ దాసరి ప్రేమ్ చందు ఆత్మ చైర్మన్ సంఘవి మురళి,మహిళా నాయకులు,యూత్ నాయకులు, మండల నాయకులు తదితరులు, పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరికీ సీపీఆర్ పై అవగాహన తప్పనిసరి

**-ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన**

**-108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్**



**చురకలు విలేఖరి,జగిత్యాల అక్టోబర్ 17 :** ప్రతి ఒక్కరికీ సీపీఆర్ పై అవగాహన తప్పనిసరిగా ఉండాలని 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ అన్నారు.శుక్రవారం జిల్లా కేంద్రంలోని ధరూర్ క్యాంప్ లో జిల్లా పరిషత్ హైస్కూల్ లో 108 ఈఎంఆర్ఐ గ్రీన్ హెల్త్ సర్వీసెస్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ ఆధ్వర్యం లో పాఠశాలలోని 9వ,10వ తరగతి విద్యార్థులకు సీపీఆర్ పై అవగాహన కల్పించారు.అనుకోని అత్యవసర పరిస్థితుల్లో గుండె ఆగిపోయిన వ్యక్తిని సీపీఆర్ చేయడం ద్వారా ఏ విధంగా బతికించవచ్చో తెలిపారు.సీపీఆర్ ప్రాముఖ్యతను విద్యార్థులకు తెలియ చేశారు.సీపీఆర్ అంటే కార్డియో పల్మనరీ రిససిటేషన్ అనగా గుండె ఆగిపోయిన వ్యక్తి (వారి గుండె రక్తాన్ని పంప్ చేయలేనప్పుడు) ప్రాణాలను కాపాడే ఒక మార్గం.ఇది వారి గుండెను పునఃప్రారంభించడానికి మరియు వారి రక్త ప్రసరణను కొనసాగించడానికి చేసే ప్రయత్నం నేటికాలంలో అకస్మాత్తుగా వస్తున్న గుండె సంబంధిత కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొన్న వారిని సకాలంలో కాపాడేందుకు కార్డియో పల్మనరీ రీససిటేషన్(సీపీఆర్)పై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండాలని 108 ఉమ్మడి కరీంనగర్ జిల్లా ప్రోగ్రాం మేనేజర్ ఎన్ జనార్ధన్ అన్నారు.సీపీఆర్ అనేది కార్డియాక్ అరెస్టులను ఎదుర్కొంటున్న వ్యక్తుల ప్రాణాలను కాపా డడానికి సీపీఆర్ అనే లైఫ్ సేవింగ్ టెక్నిక్ ఉపయోగపడుతుంద న్నారు.ఈ కార్యక్రమంలో 108 జిల్లా మేనేజర్ ఆశోద ఐలయ్య,పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై అమర్నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు జి శ్రీదేవి,ఎం శ్రీలత,ఏ గంగయ్య,షబానా ,ఎం ప్రవీణ్,ఎండి షకీల్, ఎం ప్రభాకర్,ఎన్ అనుజ,కె మనోహర్, ఈ కిరణ్,ఏ పవన్‌కుమార్ 108 సిబ్బంది వేణు,విజయ్, చంద్రశేఖర్, రాజు, శ్రీనివాస్,నరేష్ పాల్గొన్నారు.

# మరమ్మత్తుల దృశ్య విద్యుత్ అంతరాయం

**-ఇబ్రహీంపట్నం విధ్యుత్ శాఖ ఏఈ సతీష్**



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని గోదుర్ 33/11విద్యుత్ ఉప కేంద్రం లో విద్యుత్ సరఫరా లో అంతరాయం ఉంటుందని ఇబ్రహీంపట్నం ఎఇ సతీష్ శుక్రవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపకేంద్ర మరమ్మతుల్లో భాగంగా ముడవ శనివారం ఉదయం 9:00 గంటల నుండి 12:00 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని,విధ్యుత్ ఉపకేంధ్ర పరిదిలోని రైతులు, విద్యుత్ వినియోగదారులు సహకరించలని ఏ ఈ కోరారు.

# స్నేహానికి గుర్తుగా గాజుల,మెహెంది ఉత్సవం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (17) :** ఆత్మీయులు ఒకరినొకరు కలుసుకొని సంతోషంగా గడుపుతూ స్నేహానికి గుర్తుగా దోస్తుల గాజులు ధరించుకోవడం పల్లెల్లో, పట్టణాల్లో అలరిస్తున్నాయి. శుక్రవారం ఇబ్రహింపట్నం మండల కేంద్రం లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పనిచేస్తున్న మహిళ సిబ్బంది ఉత్సహంగా గాజులు,మెహెంది ఓక్కరినోక్కరు వేసుకుని ఉత్సాహంగా గడిపారు.గ్రామలలో స్నేహితులతో పాటు తోడికోడళ్ళు, ఆడపడుచులు, చిన్నపిల్లల నుండి వృద్ధుల వరకు స్త్రీలు తమ స్నేహితులతో కలిసి గాజులను మార్చుకుంటూ,గోరింటాకు పెట్టుకుని కలిసి భోజనాలు చేసుకుంటూ స్నేహ బంధాలను పదిలం చేసుకుని వాటిని ఒక దృఢమైన సంబంధంగా మార్చుకోవడానికి నిదర్శనంగా నిలుస్తున్నారు.

# మొక్కజొన్న కొనుగోలు కేంద్రం ప్రారంభం



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం ఆక్టోబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండల కేంద్రంలో మార్క్ ఫెడ్ ఆధ్వర్యంలో మొక్కజొన్న కొలువలు కేంద్రాన్ని మార్కెట్ కమిటీ చైర్మన్ బోరిగాం రాజు శుక్రవారం ప్రారంభించారు.నాన్యమైన మక్కలు14 తెమశాతం తో రైతులు తిసుకోని వచ్చి ప్రభుత్వం అందిస్తున్న క్వింటాలుకు ధర రుపాయలు 24వందలు పోందలని సుచించారు. తహసిల్దార్ వరప్రసాద్,వ్యవసాయ శాఖ అధికారి అకు రాజ్ కుమార్,మార్కెట్ వైస్ చైర్మన్ ఎలాల వెంకట్ రెడ్డి, సహకార సంఘ చైర్మన్ బద్దం గోపి, వైస్ చైర్మన్ జిల్లాల పవన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడ శ్రీకాంత్ రెడ్డి, దుదిగాం గంగాధర్,క్యాతం తిరుపతి రెడ్డి,మార్కెట్ సిబ్బంది, మార్కఫెడ్ సిబ్బంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

# శుభాకార్యానికి హాజరైన మాజీ మంత్రి కొప్పుల



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 17 :** జగి త్యాల జిల్లా వెల్గటూర్ మండలం చెగ్యాం గ్రామ బిఆర్ఎస్ పార్టీ నాయకులు దనిశెట్టి శ్రీనివాస్ గృహం లో శుక్రవారం జరిగిన ఆయన కుమారుడి దోతి ఫంక్షన్, తల్లిదండ్రుల షష్ఠిపూర్తి కార్యక్రమం లో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ పాల్గొని చిరంజీవిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ప్రత్యేక ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలి

**- మండల విద్యాధికారి గంగుల నరేశం**

**-జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కార్యక్రమం**

**చురకలు ప్రతినిధి,కోరుట్ల,అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లా విద్యాధికారి ఆదేశాల మేరకు కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో ఎస్ యన్ ఆర్ ఏజెన్సీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక ఆధార్ క్యాంపును శుక్రవారం మండల విద్యాధికారి గంగుల




నరేశం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులు ఈ ప్రత్యేక ఆధార్ క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఆధార్ కార్డులలో పుట్టిన తేదీ, పేరు, చిరునామా మార్పులు చేర్పులు చేయడం ఫోన్ నంబర్ లింక్ చేయడం కంటి వేలిముద్రల బయోమెట్రిక్ నవీకరణ అలాగే ఆధార్ కార్డు లేని విద్యార్థులకు కొత్త ఆధార్ కార్డులు తీయడం వంటి అంశాలకు ఇది మంచి అవకాశం అని చెప్పారు. తల్లిదండ్రులు ఉపాధ్యాయులు విద్యార్థులను ఈ ప్రత్యేక క్యాంపుకు తీసుకువచ్చి తమ ఆధార్ వివరాలను సరిచేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వి. గంగాధర్, ఆపరేటర్ బెక్కం శేఖర్, సి.ఆర్.పిలు పి. గంగాధర్, జ్యోతి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా జువ్వాడి దరఖాస్తు

**చురకలు ప్రతినిధి కోరుట్ల, అక్టోబర్,17 :** అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ జిల్లాల్లో జరుగుతున్న జిల్లా నూతన కమిటీ అధ్యక్షులు దరఖాస్తు స్వీకరణ కార్యక్రమంలో భాగంగా జగిత్యాల జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులుగా అవకాశం ఇవ్వాలని కోరుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంటు సభ్యులు జగిత్యాల జిల్లా ఇంచార్జ్ డాక్టర్ జై కుమార్ కు కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు శుక్రవారం సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి తాటిపర్తి జీవన్ రెడ్డి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లతో పాటు ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు పక్రుద్దీన్ రామ్ కేతువురి వెంకటేష్ ఎంఏ బాసిత్ నియోజకవర్గంలోని సుమారు 800 మంది నాయకులు కార్యకర్తలతో దరఖాస్తును అందజేశారు అనంతరం జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ ఆదేశాల మేరకు తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న జిల్లా నూతన అధ్యక్షుల ఎన్నికల్లో భాగంగా జగిత్యాల జిల్లా అధ్యక్షులుగా తనకు అవకాశం ఇవ్వాలని కోరుతూ శుక్రవారం జగిత్యాల లో జరిగిన దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమంలో దరఖాస్తులు అందజేసినట్లు జువ్వాడి నర్సింగరావు



తెలిపారు అనంతరం ఈ కార్యక్రమానికి విచ్చేసిన అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పరిశీలకులు మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ జై కుమార్ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మాజీ మంత్రి జీవన్ రెడ్డి ప్రభుత్వ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ లకు పూల బొకేలు అందజేసి శాలువాతో సన్మానించారు ఈ కార్యక్రమంలో జువ్వాడి నర్సింగరావు తోపాటు కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఏఎంసిలో మద్దతు ధరల వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి కార్యాలయంలో ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరల వాల్ పోస్టర్లను శుక్రవారం చైర్ పర్సన్ గుండాటి గోపిక జితేందర్ రెడ్డి సభ్యులతో కలిసి ఆవిష్కరించారు. 2025-26 సం,కు గాను పత్తికి మద్దతు ధర క్వింటాల్ కు 8,110 రూ,లు నిర్ణయించిందని రైతులు పత్తి,ఇతరధాన్యముల ను దళారులకు అమ్మి మోసపో కుండా



ప్రభుత్వం కల్పించిన మద్దతు ధరలను పొందాలని కోరారు.రైతులు తమ పత్తిని అమ్ముకొనుటకు ఈ సంవత్సరం కొత్తగా వచ్చిన కిసాన్ యాప్‌ను వినియోగించి వారి మొబైల్ నుండి పత్తి పంటను నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా పంట నమోదు చేసుకోకుంటే సిసిఐ పత్తి కొనుగోళ్ళు చేయరని,తేమ శాతం 8 నుండి 12శాతం మించకుండా ఉండాలని,నాణ్యమైన పత్తిని తీసుకు రావాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమము లో వైస్ చైర్మన్ గోళ్ళ తిరుపతి, పాలకవర్గ సభ్యులు,సప్ప లింగయ్య, ద్యావ మహిపాల్ రెడ్డి,జూపాక ప్రవీణ్, మాజీ ఉప సర్పంచ్ గుండాటి సందీప్ రెడ్డి,బిడారి భూమయ్య, రామిండ్ల లక్ష్మణ్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# డాడీస్ రోడ్ సిక్కర్ ఓ రక్షణ కవచం

**-జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.శ్రీనివాస్**

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17 :** వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి డాడీస్ కోడ్ సిక్కర్ ఓ రక్షణ కవచమని జిల్లా రవాణాశాఖ అధికారి ఎం.శ్రీనివాస్ అన్నారు. శుక్రవారం తాటిపల్లిలోని జిల్లా రవాణాశాఖ అధికారి కార్యాలయంలో డాడీస్ రోడ్ ఫ్రాంచైజ్జు ప్రారంభించి క్యూఆర్



స్టిక్కర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాహనాలకు డాడీస్ రోడ్ యాప్ క్యూఆర్ కోడ్ స్టిక్కర్ వేసుకోవడం వల్ల 8 రకాల ప్రయోజనాలు ఉంటాయని తెలిపారు. ప్రమాద సందేశం, రక్త నిధి, పార్కింగ్ సమస్య, పత్రాలు భద్రపరచుట, రిమైండర్లు, లాక్ హెచ్చరిక, బోయింగ్ హెచ్చరిక లాంటి ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అనుకోని ప్రమాదాలు జరిగినప్పుడు ప్రాణాపాయ స్థితిలో ఉన్న మనిషి ప్రాణాలు కాపాడటమే డాడీస్ రోడ్ యాన్ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాడీస్ రోడ్ యాప్ జగిత్యాల జిల్లా సేల్స్ మేనేజర్ లు ఆడెపు వెంకటేష్, కందుకూరి స్వామి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించిన ఎంపిడిఓ



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం అక్టోబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని కోజన్ కోత్తుర్ గ్రామంలో శుక్రవారం ప్రభుత్వ పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఇబ్రహీంపట్నం ఎంపిడిఓ మహమ్మద్ సలిం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆహార నిల్వలను, వంట పాత్రలను , రిజిస్టర్లు తనిఖీ చేసి మధ్యాహ్న భోజనం వంట చేయుచున్న వంట కార్మికురాలితో పాత్రలు మరియు పరిసరాలు ఎల్లప్పుడూ పరిశుభ్రంగా ఉంచుకోవాలని ,పిల్లలకు వేడివేడి ఆహారాన్ని మాత్రమే అందించాలని సుచన చేశారు. అహరం ఎలాంటి కలుషితం కాకుండా తగు జాగ్రత్తలు వహిస్తూ పిల్లలకు నాణ్యమైన రుచికరమైన ఆహారాన్ని అందించాలని ఎంపిడిఓ నిర్వహకులను కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు,పంచాయతీ కార్యదర్శి తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి టీకాలు



**చురకలు విలేకరి ఇబ్రహింపట్నం అక్టోబర్ (17) :** జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని యామపుర్ గ్రామంలో శుక్రవారం పాడి రైతులు గాలికుంటు వ్యాధి టీకాలు వేయించాలని, జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం పశు వైద్యాధికారి డాక్టర్ శైలజ అధ్వర్యంలో పశువులకు టికాలు వేశారు. ప్రతి ఆరు మసాలాకొకసారి రైతులు విధిగా టీకాలు వేంచుకోవాలని, గాలికుంటూ వ్యాధి ద్వారా వచ్చే నష్టాలను రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పశువైద్య సిబ్బంది జమున,రవితేజ, ప్రేమ్ గ్రామస్తులు గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పశువులకు ఉచిత గాలికుంటు నివారణ టీకాలు



**చురకలు, విలేఖరి,వెల్గటూర్,అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలంలోని జగదేవుపేటలో 72 ఆవులు,ఎద్దులు,80 గేదెల కు ఉచితంగా గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు పశువైద్యాధికారిణి పి శ్రీప్రియ తెలిపారు. పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమాన్ని అన్ని గ్రామాల పాడి రైతులు వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పశు వైద్య సిబ్బంది, పాడిరైతులు, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

# యువ క్రీడాకారులకు జెర్సీలు పంపిణి

**చురకలు, విలేఖరి, వెల్గటూర్,అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండల కేంద్రం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో శుక్రవారం యువక్రీడా కారులను ప్రోత్సాహించేందుకుగాను



స్థానిక కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మెరుగు నరేష్ గౌడ్ క్రీడాకారులకు జెర్సీదుస్తులను అందజేశారు. దేశ భవిష్యత్తు యువతలోనే నిక్షిప్తమై ఉందని, క్రీడలు శారీరక దారుద్యం,మానసిక ఉల్లాసం కలిగిస్తాయని,యువత క్రీడల్లో రాణించి తమ కుటుంబంతోపాటు, గ్రామానికి పేరుతేవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో సీనియర్ వాలీబాల్ కోచ్ కాంపల్లి సతీష్,కాంగ్రెస్ నాయకులు జూపాక ప్రవీణ్,సీనియర్ వాలీబాల్ క్రీడాకారులు మూగల సంతోష్,నక్క సురేష్,మేకల వికాస్,మోతే సాయి,అరవింద్ తదితరులు పాల్గొన్నారు.

## బిసిలకు 42 శాతం రిజర్వేషన్లు సాధించే వరకు బిసి జెఎసి ఉద్యమిస్తోంది

**-బిసి జెఎసి మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి**
**-ఈ నెల 18న ఎల్లారెడ్డిపేట మండల బిసిల బంద్‌ను విజయవంతం చేయండి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42శాతం రిజర్వేషన్లు సాదించే వరకు ఉద్యమిస్తోందని బిసి జెఎసి మండల కన్వీనర్ బండారి బాల్ రెడ్డి పేర్కోన్నారు.బీసీ సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని లయన్స్ క్లబ్బులో సమీక్ష సమావేశం శుక్రవారం జరిగింది ఈ సందర్భంగా బిసి జెఎసి కన్వీనర్ బండారి బాల్రెడ్డి మాట్లాడుతూ ఈనెల 18న శనివారం ఎల్లారెడ్డిపేట మండల బీసీ బంద్‌ను హొటళ్ళ యజమానులు వ్యాపార సంస్థలు,ప్రైవేటు ప్రభుత్వ కళాశాలలు పాఠశాలలు విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బీసీ సంఘాల నాయకులు ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలోని పాఠశాలల యజమానులను వ్యాపార సంస్థలను 18న జరిగే బంద్‌కు సహకరించి విజయవంతం చేయాలని స్వయంగా కలిసి విజ్ఞప్తి చేశారు.42 శాతం బిసి రిజర్వేషన్ల పై కోర్టుకు వెళ్లి స్టే తెచ్చినటువంటి వారు కోర్టుకు వెళ్ళి స్టేను ఎత్తివేసి బీసీలకు సహకరించాలని కోరారు.పార్టీలకు అతీతంగా బిసి బిడ్డలందరూ 18న జరిగే బిసి బంద్‌లో స్వచ్ఛందంగా పాల్గొని విజయ వంతం చేయాలని ఆయన కోరారు.బిసి సంఘాల నాయకులు మీసం రాజం, దోమ్మాటి నర్సయ్య,షేక్ గౌస్‌బాయి, మాట్లాడుతూ కాంగ్రెస్,బిఆర్ఎస్, బిజెపి,బిఎస్పిపార్టీలకు చెందిన నాయకులు పార్టీలకతీతంగా ఏర్పడిన బీసీ జేఏసీలో స్వచ్ఛందంగా 42% రిజర్వేషన్లు సాధించుకునేంతవరకు ఐక్యమత్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు.18న నిర్వహించ తలపెట్టిన బీసీ బంద్‌కు వ్యాపారస్తులు అందరూ సహకరించి విజయవంతం చేయాలని వారు కోరారు.ఈ సమావేశంలో వివిధ పార్టీలకు చెందిన బిసి నాయకులు కంచర్లరాజు,మందాటి దేవేందర్ యాదవ్,చోక్కి కైలాసం, కళ్యాణ్,నంది కిషన్,కంచర్ల నర్సింలు, మండే శ్రీనివాస్ యాదవ్,మేగి నరసయ్య, సిరిపురం మహేందర్, భూపతి,దుంపెన రమేష్,కదిరే శ్రీనివాస్ గౌడ్,చేట్కూరి బాలాగౌడ్,చేట్కూరి తిరుపతి గౌడ్,ద్యాగం లక్ష్మీనర్సు, పుల్లయ్యగారి తిరుపతి గౌడ్,పూసవేర్ల లక్ష్మణ్,జర్నలిస్టులు పెంటం శ్రీనివాస్ శ్యామంతుల అనిల్ పాల్గొన్నారు.

## రామకృష్ణకాలనీలో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**-117 బైక్‌లు 07 ఆటోలు స్వాధీనం**



**చురకలు ప్రతినిధి,కరీంనగర్, అక్టోబరు 17 :** కరీంనగర్ పోలీస్ కమీషనర్ గౌష్ ఆలం ఆదేశాల మేరకు ఎల్.ఎం.డి. పోలీస్ స్టేషన్ పరిధిలోని రామకృష్ణ కాలనీ లో ఈరోజు కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. ఈ ఆపరేషన్‌లో పలు అంశాలపై తనిఖీలు కొనసాగినవన్నారు. పాత నేరస్థులు అద్దెకు ఇల్లు తీసుకుని నివసిస్తున్నారా అని ఆరాదీశారు. సరైన ధృవపత్రాలు లేని 124 వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వీటిలో 117 బైకులు, 07ఆటోలు ఉన్నాయి.ఈ సందర్భంగా పోలీస్ అధికారులు స్థానిక ప్రజలకు పలు అంశాలపై అవగాహన కల్పించారు.

**సైబర్ నేరాలపై అవగాహన:**

సైబర్ నేరాలు జరుగుతున్న తీరును వివరించి,సైబర్ నేరానికి గురైనట్లయితే వెంటనే స్పందించి, నేరం జరిగిన గంట లోపల 1930 నంబర్‌కు ఫోన్ చేయడం ద్వారా తస్కరించబడిన సొమ్మును ఫ్రీజ్ చేసి తిరిగి పొందవచ్చని తెలిపారు.

**మాదక ద్రవ్యాల దుర్వినియోగంపై హెచ్చరిక:**

మాదక ద్రవ్యాలను దుర్వినియోగం చేయడం, వాటిని అక్రమంగా రవాణా చేయడం, అమ్మకం, వినియోగించడం చట్ట ప్రకారం నేరం అని పోలీసులు స్పష్టం చేశారు. అంతేకాకుండా, వాటి వలన కలిగే దుష్పరిణామాలపై స్థానికులకు అవగాహన కల్పించారు.

**అసాంఘిక కార్యకలాపాలపై కఠిన చర్యలు:**

చట్ట వ్యతిరేక, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వారిపై కఠిన చర్యలు తప్పవని కమీషనర్ గౌష్ ఆలం హెచ్చరించారు. శాంతి భద్రతలకు విఘాతం కల్పించే వ్యక్తులపై సమాచారం అందించాలని ప్రజలను కోరారు.చట్ట వ్యతిరేక కార్యకలాపాలపై ఏదైనా సమాచారం ఉంటే డయల్ 100 ద్వారా లేదా స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు.అంతేకాకుండా షీ టీం మరియు టి సేఫ్ యాప్ గురించి అవగాహనా కల్పించారు.

సీసీ కెమెరాల ప్రాముఖ్యత మరియు నేరాలను అరికట్టేందుకు , నేర పరిశోధనలో వాటి ప్రాముఖ్యతను వివరించగా,కాలనీ భద్రత కోసం నేను సైతం అంటూ,గ్రామ పెద్దలు 55 కెమెరాలు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చారని సీపీ తెలిపారు. స్టేట్ హైవేను పక్కనే ఆనుకుని రామకృష్ణ కాలనీ ఉన్నందున తరుచూ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని సీపీ తెలిపారు,రోడ్డు భద్రత నియమాల పై అవగాహన కల్పించడంతో ప్రజలు రోడ్డు నియమా లను తప్పనిసరిగా పాటించాలని విజ్ఞప్తి చేసారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ విజయకుమార్, ఇన్స్పెక్టర్లు సదన్ కుమార్,బిల్లా కోటేశ్వర్,ప్రదీప్,శ్రీలత,పుల్లయ్య , సరిలాల్,ఎల్.ఎం.డి.పోలీస్ స్టేషన్ ఎస్సై శ్రీకాంత్‌లతో పాటు ఇతర అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

## వైభవంగా ఆలయ పునరుద్ధరణ మహోత్సవం



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 17 :** గోదావరిఖని,ఐ.బి. కాలనీలో గల శ్రీ విఘ్నేశ్వర-భక్తాంజనేయస్వామి ఆలయ పునరుద్ధరణ మహోత్సవాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఆలయ పునరుద్ధరణ దాత మరియు ఈ కార్యక్రమ ప్రధాన నిర్వాహకులు అంబటి సరోజిని, మల్లికార్జునరావు ల కోడలు -కుమారుడు అర్చనా-సంతోష్ రావు అంబటి దంపతులు. ఆలయ నిర్వాహకులు,ఐ.బి.కాలనీ భక్తులు, ప్రజల ఆద్వర్యంలో ఈ వేడుకలు విశేష భక్తి శ్రద్ధలతో కొనసాగుతున్నాయి. మూడు రోజుల ఉత్సవాల కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున గోపూజ,గ్రామదేవతల పూజ, శతఘటాభిషేకం, వాస్తు పూజ, సుందరకాండ పారాయణం, మన్యుసూక్త సంపుటి అభిషేకం వంటి పూజా కార్యక్రమాలను ఆలయ వేద పండితులు భాస్కర శర్మ శ్రీ రాంబట్ల శివశర్మ ల ఆధ్వర్యంలో అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా శనివారం ఉదయం మన్యుసూక్త సంపుటి హోమం,హనుమాన్ మూలమంత్ర హోమం,సుందరకాండ పారాయణ ముగింపు, మహాపూర్ణాహుతి అనంతరం అన్నప్రసాదం నిర్వహించబడనుంది అని ఆలయ నిర్వాహకులు తెలిపారు.ఈ మహోత్సవ కార్యక్రమానికి మంచిర్యాల డీసీపీ ఏ. భాస్కర్ బిజెపి నాయకులు సోమరపు లావణ్య-అరుణ్ కుమార్, బి ఆర్ ఎస్ నాయకులు కౌశిక లత-హరి, రాధాకృష్ణ దేవాలయ కమిటీ నాయకులు వొల్లాల సునీల-సురేష్ తో పాటు పీచర శ్రీనివాస్, డా. జగన్ మోహన్ రావు, గంట రవి, కొట్టె నరేష్, గంప శ్రీను, పల్లెర్ల సత్యనారాయణ, కూడికాల కృష్ణ,కె.సంపత్ రెడ్డి,ఏ. కొండల్ రెడ్డి,బూర్ల రమేష్ తదితరులతో పాటు భక్తులు పాల్గొన్నారు.

## వాయిదా పడ్డ పిఎసిఎస్ సర్వసభ్య సమావేశం



**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 17 :** వీణవంక మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘంలో సర్వసభ్య సమావేశం శుక్రవారం జరగాల్సి ఉండగా సరిపడ సభ్యులు రాకపోవడంతో వాయిదా వేసినట్లు సొసైటీ చైర్మన్ విజయభాస్కర్ రెడ్డి తెలిపారు. తదుపరి సర్వేసభ్య సమావేశం తేదీని త్వరలో ప్రకటిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్లు పాల్గొన్నారు.

## సిపిఆర్‌పై విద్యార్థులకు అవగాహన





**చురకలు విలేఖరి వీణవంక అక్టోబర్ 17 :** వీణవంక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్లచే గుండెపోటు వచ్చిన వ్యక్తి కి సిపిఆర్ చేయడంపై ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థి విద్యార్థులకు అవగాహన శుక్రవారం కల్పించారు.ఈ సందర్భంగా డాక్టర్లు మాట్లాడారు.గుండెపోటు వచ్చినప్పుడు అపస్మారక స్థితిలో ఉన్న వ్యక్తిని కాపాడటానికి సిపిఆర్ విధానాన్ని ప్రయోగాత్మకంగా మ్యాన్ కిన్ బొమ్మ ద్వారా చేసి విద్యార్థులకు వివరించారు. ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నప్పుడు వెంటనే 108 అంబులెన్స్ సమాచార ఇవ్వాలి. గుండెపోటు వచ్చిన వ్యక్తి కి స్పందన లేకున్నా వ్యక్తి శ్వాసను పరిశీలించి వెంటనే సిపిఆర్ చేయాలని తెలిపారు.సిపిఆర్ విధానము ద్వారా చావు బతుకులో ఉన్న వ్యక్తిని బ్రతికించి వచ్చునని అన్నారు ఈ కార్యక్రమంలో డాక్టర్లు వరుణ,రజనీకాంత్,తేజస్విని,కళాశాల ప్రిన్సిపల్ రాజిరెడ్డి రెడ్డి, అధ్యాపకులు విద్యార్థులు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## త్రాగునీటి సమస్యలకు తావు లేదు

**-పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు**



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 17 :** పెద్దపల్లి నియోజకవర్గంలో త్రాగునీటి సమస్య లేకుండా చేస్తామని పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి నియోజకవర్గంలో కాల్వ శ్రీరాంపూర్ మండలం పందిల్ల గ్రామంలో మిషన్ భగీరథ (ఆర్ డబ్ల్యూ ఎస్) అంతర్గత ఇంజనీరింగ్ శాఖ ద్వారా నూతన మంచినీటి సరఫరా పైపులైన్ నిర్మాణం కోసం సి.ఏ.ఎఫ్ ద్వారా ?10 లక్షల రూపాయల నిధులతో స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణారావు చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# పోషణ్ వాటికాపై అవగాహన శిక్షణా కార్యక్రమం

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి,) అక్టోబర్ 17 :** పోషణ్ వాటికా కేంద్ర ప్రాజెక్ట్‌లో భాగంగా పెద్దపల్లి జిల్లా రామగిరిఖిల్లాలోని కృషి విజ్ఞాన్ కేంద్రం ఆధ్వర్యంలో "కిచెన్ గార్డెన్-సాగు పద్ధతులు మరియు పోషక విలువలు"అనే అంశంపై ఒకరోజు శిక్షణా కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి జిల్లా మహిళా మరియు శిశు సంక్షేమ శాఖ తో కలిసి సంయుక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డా. ఎ. శ్రీనివాస్, ప్రొగ్రమ్మె కోఆర్డినేటర్ అండ్ హెడ్, అంగన్వాడీ ఉపాధ్యాయులను ఉద్దేశించి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ్ వాటికా స్థాపన యొక్క




ప్రాముఖ్యతను వివరించారు.పెద్దపల్లి జిల్లాకు ఆదర్శంగా 15 అంగన్వాడీ కేంద్రాలను కృషి విజ్ఞాన కేంద్రం తీసుకుని నమూనా పోషణ వనాలుగా అభివృద్ధి చేస్తుందని తెలిపారు. డా.వై.వెంకన్న పురాతన కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో కూరగాయల సాగు పద్ధతులు మరియు ప్రస్తుత పరిస్థితుల్లో వాటి మార్పు గురించి వివరించారు.డా. బి. భాస్కర్ రావు అంగన్వాడీ కేంద్రాల్లో కిచెన్ గార్డెన్ ఏర్పాటు విధానం, పంట సంరక్షణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై సమగ్రంగా వివరించారు. డా. కిరణ్ పిల్లి కిచెన్ గార్డెన్ల మట్టి నిర్వహణ మరియు వంటగదిలో మిగిలిన వ్యర్థాలను నేలలో కలిపి దానిని శక్తివంతంగా మార్చే విధానం గురించి వివరించారు.డా. బి. నవ్య కూరగాయల పోషక విలువలు, వాటిని గర్భిణీ స్త్రీలు మరియు 0-6 సంవత్సరాల పిల్లలకు సరైన పద్ధతిలో అందించే విధానం గురించి వివరించారు.అలాగే పిల్లలు మరియు గర్భిణీ స్త్రీల కోసం ఆహారపు సమతుల్య పళ్ళెం మరియు ఆహారపు సమయ పట్టిక గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి, రామగుండం మరియు మంథని మండలాలకు చెందిన మొత్తం 90 మంది అంగన్వాడీ ఉపాధ్యాయులు, క్లస్టర్ స్థాయి సీడీపీఓ సూపెర్వైసోర్స్ మరియు మంథని, రామగుండం, పెద్దపల్లి సీడీపీఓలు పాల్గొన్నారు.

# బీసీ బంద్‌కు సంపూర్ణ మద్దతు

**-బీసీల పట్ల బిజెపి, బిఆర్ఎస్ పార్టీల కపట ప్రేమ**

**-పెద్దపల్లి శాసనసభ్యులు విజయరమణ రావు**

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 17 :** బీసీలకు స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని కోరుతూ ఈనెల 18న బీసీ సంఘాలు తలపెట్టిన రాష్ట్రవ్యాప్త బంద్ కు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటించిందని శుక్రవారం రోజున కాల్వ శ్రీరాంపూర్ మండలం పెగడపల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు మద్దతు ప్రకటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణ రావు మాట్లాడుతూ... బిసి లకు విద్యా, ఉద్యోగ, రాజకీయ



రంగాల్లో అవకాశాలు పెరగాలని బీసీ కుల గణన నిర్వహించిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి, కాంగ్రెస్ పార్టీకే దక్కిందన్నారు. బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని మొదటి నుండి కాంగ్రెస్ పార్టీ నినాదంగా పెట్టుకుందని చెప్పారు. 18న జరిగే బందులో పెద్దపెల్లి నియోజకవర్గానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొంటారని ఆయన తెలిపారు. 42 శాతం రిజర్వేషన్లపై రాష్ట్ర ప్రభుత్వం ఆర్డినెన్స్ జారీ చేసి గవర్నర్ ఆమోదానికి పంపితే తగిన స్పందన రాలేదని తెలిపారు. ఈ విషయంలో కేంద్రంపై ఒత్తిడి తెచ్చేందుకు ఢిల్లీ లోని జంతర్ మంతర్ వద్ద వేలాది మందితో ధర్నా నిర్వహించినప్పటికీ కేంద్రం నుండి ఫలితం శూన్యమని అన్నారు. కేంద్ర ప్రభుత్వానికి బీసీ రిజర్వేషన్ల పెంపు పట్ల ఇష్టం లేదన్నారు. రాష్ట్రానికి సంబంధించిన ఎనిమిది మంది ఎంపీలు, ఇందులో ఇద్దరు కేంద్ర మంత్రులు ఉన్నప్పటికీ బిల్లు ఆమోదానికి గవర్నర్ ను ఒప్పించలేకపోతున్నారని తెలిపారు. బిజెపి తీరు ఇలా ఉండగా, గతంలో స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లను 23 శాతానికి బీఆర్ఎస్ పార్టీ తగ్గించిందని, ప్రస్తుతం ఈ రెండు పార్టీలు బీసీల పట్ల చూపుతున్న కపట ప్రేమను ప్రజలు గమనించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ గోపగాని సారయ్య గౌడ్, మార్కెట్ చైర్మన్ రామిడి తిరుపతి రెడ్డి,కాల్వశ్రీరాంపూర్ మండల అధ్యక్షులు గజనావేన సదయ్య మరియు ఓదెల మల్లికార్జున స్వామి డైరెక్టర్లు మరియు మార్కెట్ డైరెక్టర్లు మాజీ జడ్పీటీసీ లంక సదయ్య లు,ఎంపీపీ లు, సర్పంచ్ లు, ఎంపీటీసీలు మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,యూత్ కాంగ్రెస్ నాయకులు మరియు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి వివేక్ వెంకటస్వామి కృషితో

# ముంపు బాధితులకు న్యాయం

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 17 :** కాళేశ్వరం ప్రాజెక్ట్ బ్యాక్‌వాటర్ కారణంగా నష్టపోయిన రైతులు, గ్రామాల కోసం సంవత్సరాలుగా పోరాడిన చెన్నూరు నియోజకవర్గ ఎమ్మెల్యే, ప్రస్తుత కార్మిక మరియు గనుల శాఖ మంత్రి డా. వివేక్ వెంకటస్వామి మరోసారి తన హామీని నిలబెట్టుకున్నారు.ఎన్నికల సమయంలో ఇచ్చిన మాటను నిలబెట్టుకుంటూ, చెన్నూరు నియోజకవర్గంలోని కోటపల్లి మండలానికి చెందిన రైతులకు రూ.10 కోట్ల పరిహారం మంజూరు చేయడం ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ముంపు బాధితులకు నిజమైన న్యాయం చేసింది.డిసెంబర్ 18 తర్వాత మొదటి



విడత పరిహారం రైతుల ఖాతాల్లో జమ కానుంది అని మంత్రి వివేక్ తెలిపారు.బ్యాక్‌వాటర్ వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగే వరకు తాను కృషి చేస్తానని మంత్రి వివేక్ వెంకటస్వామి స్పష్టం చేశారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట అక్టోబర్ 17 :** నిరుపేదల కుటుంబాల వైద్యానికి ముఖ్యమంత్రి సహాయ నిధి ఎంతగానో ఉపయోగం పడుతుందని పదిర గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెరుకు ఎల్లయ్య యాదవ్, పేర్కొన్నారు. ఎల్లారెడ్డిపేట మండలంపదిర గ్రామానికి చెందిన వడ్నాల కల్పన (26,500) కుంభాల వెంకటరెడ్డి (10,000)గార్లకు చెక్కులను,ఏఎంసీ డైరెక్టర్ గుల్లపల్లి లక్ష్మారెడ్డి,కాంగ్రెస్ పార్టీ నాయకులు మూర్తివెంకటేష్,శ్రీకాంత్‌రెడ్డి, వెంకట్ రెడ్డి,రవిలు కలిసి అందజేయడం జరిగింది.లబ్ధిదారులు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి కి ,రాష్ట్ర ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యేశ్రీ ఆది శ్రీనివాస్‌కు కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జీ శ్రీ కె కె మహేందర్‌రెడ్డికి కాంగ్రెస్ పార్టీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు.

# న్యాయ విజ్ఞాన సదస్సు




**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ అక్టోబర్ 17 :** తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ ఆదేశాలకు అనుగుణంగా జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ కార్యదర్శి మరియు సీనియర్ సివిల్ జడ్జి కె.వెంకటేష్ గారు నుస్తులాపూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ను సందర్శించి న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు వినయ విధేయతలు విద్యార్థులతో మృతిస్తూ సైబర్ లాస్ బాల్య వివాహాల నిరోధక చట్టం మరియు ఇతర చట్టాలపై అవగాహన ఏర్పరిచారు విద్యార్థులు బాల్యం నుండే మంచి నడవడికను అలవర్చుకోవాలని చదువుకుంటే మంచి నడవడిక ముఖ్యమని తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో ఏదైనా న్యాయసహాయమైన జిల్లా న్యాయ సేవ అధికార సంస్థను సంప్రదించవల సిందిగా కోరారు ఇట్టి కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి కే వెంకటేష్‌తో పాటు లీగల్ ఏడ్ డిఫెన్స్ కౌన్సిల్ తనకు మహేష్ మరియు న్యాయ సేవాధికార సంస్థ మెంబర్ ఎ కిరణ్‌కుమార్ మరియు పాఠశాల ఉపాధ్యాయిని,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# జిల్లాస్థాయి ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ అక్టోబర్ 17 :** జిల్లా సాయి అండర్ 14- 17 ఫుట్ బాల్ పోటీలకు జంగిలి మనీ మోక్ష అనే విద్యార్థిను ఎంపికయ్యారు. కమాన్ పూర్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తున్న జంగిలి రమేష్ కూతురు ఆర్ ఎఫ్ సి ఎల్ లో శ్రీ చైతన్య పాఠశాలలో ఆరో తరగతి చదువుతోంది. ఎనిమిదవ కాలనీ సింగరేణి స్కూల్ మైదానంలో ఫుట్‌బాల్ టోర్నమెంట్ కం సెలక్షన్ కు భారీ ఎత్తున విద్యార్థులు విద్యార్థులు రాగా ఇందులో గోల్ కీపర్‌గా జంగిలి మని మోక్ష ఎంపికయ్యారు. త్వరలో పెద్దపెల్లి జిల్లా స్థాయి పోటీల్లో ఆమె గోల్ కీపర్‌గా ఎంపికైంది.మనీ మోక్ష ఎంపిక పట్ల తోటి పోలీసు సిబ్బంది ఎస్సై కొట్టే ప్రసాద్ ఏఎస్ఐలు ఖలీల్ ఖాన్ రహీంతో పాటు బాబన్న తదితరులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# మండలంలోని రైతులకు లో వోల్టేజ్ సమస్యలు రాకుండా చూడాలి



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట అక్టోబర్ 17 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని రైతులకులో వోల్టేజ్ సమస్యలు రాకుండా చూడాలని సెస్ డైరెక్టర్ వరుస కృష్ణా హరి సిబ్బందిని ఆదేశించారు.సెస్ కార్యాలయంలో డైరెక్టర్ వరుస కృష్ణ హరి అధ్యక్షతన శుక్రవారం సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో ఏఈ బుర్ర పృథ్వీధర్ గౌడ్ సెస్ సిబ్బంది ఎక్కడైనా ట్రాన్స్ఫార్మర్లు అవసరం ఉంటే పెట్టించాలని సూచించారు.లో వోల్టేజ్ రాకుండా చూడాలని విద్యుత్ సిబ్బందికి ఆయన సూచించారు.

# నాణ్యమైన విత్తనాలు నాటి అధిక దిగుబడి పొందండి

**ప్రధాన సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ శరత్ చంద్ర**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 17 :** నాణ్యమైన విత్తనాలు నాటి అధిక దిగుబడి పొందాలని కూనారం శాస్త్రవేత్త శరత్ చంద్ర అన్నారు. శుక్రవారం పుట్నూరు, జయ్యారం గ్రామంలో నాణ్యమైన విత్తనం అనే క్షేత్ర స్థా యి పర్యటన లో (వ్యవసాయ పరిశోధన స్టేషన్) హెడ్ ముఖ్య సూచనలు రైతులకు ఇవ్వడం జరిగింది. పుట్నూరు, జయ్యా రం గ్రామం లో ప్రతి గ్రామానికి నాణ్య మైన విత్తనం' కార్యక్రమం లో భాగంగా ఈ వానాకాలం జూన్ మొదటి వారంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం పరిశోధన కేంద్రాల్లో అభివృద్ధి చేసిన నాణ్యమైన వరి రకాల ( కె.ఎన్.ఎమ్ 1638 ,కె. ఎన్.ఎమ్ 118 , కె.ఎన్.ఎమ్ 12510) మరియు పెసర (యం.జి.జి 295) విత్తనాలను ప్రతి రెవెన్యూ గ్రామానికి ఇద్దరు అభ్యుదయ రైతులకు పాలకుర్తి వ్యవసాయ శాఖ మరియు ఏ ఆర్ ఎస్ కూనారం వారు ఉచితంగా పంపిణీ చేయడం జరిగింది.రైతులు ప్రతి సీజన్లో విత్తనాన్ని కొనకుండా వరి మరియు పెసర రకాన్ని అభివృద్ధి చేసుకొని విత్తనాలుగా వాడుకుంటే, విత్తన పెట్టుబడి మిగలడమే కాకుండ అధిక దిగుబడులు పొందవచ్చన్నారు. మన జిల్లా లో వరి ప్రధానమైన పంట,ఈ ఏడు వరి పంటల కు తెగుళ్ల విస్తృతంగా వ్యాప్తి చెందాయి అని , వరి పంట ఈని గొలుసులు బయటకు వచ్చాక గింజ గట్టి పడకుండా తాలుపోయి తెల్లగా నిలబడిపోతుంది మరియు ఆకులు ఎర్రబారుతున్నాయి అని ఈ సమస్య వివిధ చీడపీడల ద్వారా ఏర్పడుతుంది అలాగే మన జిల్లా లో గత మాసం అధిక వర్షాలు కురవడం ప్రస్తుత వాతావరణ పరిస్థితుల ప్రభావం మరియు అధిక యూరియా వాడడం వల్ల ఇట్టి చీడ పీడలు అన్ని పొలాలకు వ్యాప్తి చెందాయి అని ఈ సందర్భంగా ఆయన రైతులకు తెలియజేసారు.మన పాలకుర్తి మండలం లో రైతులు వరిలో ఎండాకు తెగులు, సుడిదోమ వస్తున్నందున రైతులు తమ తమ పొలాల్లో గమనించి వెంటనే సరైన మందులను వ్యవసాయ అధికారులను సంప్రదించి పిచికారి చేసుకోవాలని అందుకుగాను వెంటనే గాలి, ఎండ తగిలేలా పొలం పాయలు తీసి మందును మొక్క యొక్క మొదళ్ళు లో పడేలా పిచికారి చేయాలన్నారు. పైమెట్రీ జైన్ 50% డబ్ల్యూజి120 గ్రాములు/ ఎకరం పొలానికి లేదా ట్రై ఫ్లూమెజోపైరం (పెక్సాలన్ ) 100 మిల్లీ లీటర్లు/ ఎకరం పొలానికి పిచికారి చేయాలని ఈ సందర్భంగా వారు సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి ఎం .యోజన , వ్యవసాయ అధికారి బండి ప్రమోద్ కుమార్ ,మరియు వరి సాగు రైతులు కొమ్ము సత్యనారాయణ ,కొండపల్కల రాజయ్య ,దుర్గయ్య ,పడాల రాజు ,చింతకింది సత్తయ్య ,డీసీఎంస్ డీలర్ తోట ప్రశాంత్ మరియు ఇతర రైతులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ పై దాడి అమానుషం

**-ఎంఎస్పీ కరీంనగర్ జిల్లా అధ్యక్షుడు తునికి వసంత్**



**చురకలు ప్రతినిధి హుజురాబాద్ అక్టోబర్ 17 :** సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయి పై ఇటీవల జరిగిన దాడిని ఖండిస్తూ ఎంఆర్పిఎస్, ఎంఎస్పి, అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో గురువారం హుజురాబాద్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్చార్జి మంద రాజు మాట్లాడుతూ ప్రధాన న్యాయమూర్తి హోదాలో, రాజ్యాంగబద్ధమైన పదవిలో, రాష్ట్రపతి తర్వాత అత్యంత ప్రాధాన్యం ఉన్న పదవిలో ఉన్న బిఆర్ గబాయి లాయర్ల వాదనలు వింటున్న సమయంలో రాకేష్ కిషోర్ అనే వ్యక్తి షూ విసిరి దాడికి పాల్పడడం క్షమించారని నేరమని అన్నారు. ఈ దాడి అనాగరికమైందనీ, ప్రజాస్వామిక స్ఫూర్తి రాజ్యాంగ మీద జరిగిన దాడి అని అన్నారు. ఇది యావత్ దేశాన్ని దిగ్భ్రాంతికి గురిచేసిందనీ, దళిత పీడిత వర్గాల ప్రజలను తీవ్ర మనోవేదనకు గురిచేసిందని ఆవేదన వ్యక్తం చేశారు. దళితుడైన బిఆర్ గవాయి సుప్రీంకోర్టు చీఫ్ జస్టిస్ కావడం కొన్ని శక్తులు జీర్ణించుకోలేక పోతున్నాయని అన్నారు. దాడికి పాల్పడిన రాకేష్ అనే వ్యక్తి పై కేసు నమోదు చేసి వెంటనే అరెస్టు చేయాలని, దాడి వెనుక ఉన్న శక్తులను గుర్తించి వారికి శిక్షలు పడేలా చేయాలని, దీనిపై సమగ్రమైన దర్యాప్తు జరిపించాలని కోరారు. తహసిల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు రుద్రారపు రామచంద్రం, ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు మారేపల్లి శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి రొంటాల రాజ్ కుమార్, మొలుగురి ప్రభాకర్, ముక్క రమేష్, దేవసాని ప్రియదర్శిని, మాదుగుల ఓదెలు, వేల్పుల విజయ్ కుమార్,మొలుగు శ్రీనివాస్, గుడ్డెలుగుల మధు తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలి




**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17:** ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్గి ఉండాలని జగిత్యాల టౌన్ ఇన్స్పెక్టర్ పి.కరుణాకర్ అన్నారు. శుక్రవారం జిల్లా అశోక్ కుమార్ ఆదేశాల మేరకు పట్టణంలోని పురాణిపేట ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు పోలీస్ పాఠశాల అనే కార్యక్రమంలో భాగంగా ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఇన్స్ పెక్టర్ కరుణాకర్ మాట్లాడుతూ ట్రాఫిక్ నిబంధనలపై చిన్నప్పటి నుంచే అవగాహన కల్గి ఉండాలని, నిబంధనలు పాటించడం వలన రోడ్డు ప్రమాదాలు నివారించవచ్చన్నారు. నిబంధనలను పాటించడం ఒ బాధ్యతగా అలవాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ ఎస్ఐ మల్లేష్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## వైభవంగా కుంకును పూజ



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 17:** జగిత్యాల పట్టణంలోని శ్రీసూర్య ధన్వంతరి దేవాలయంలో శుక్రవారం శ్రీధనలక్ష్మి సేవా సమితి ఆధ్వర్యంలో ఆశ్వీయుజ మాసం, శుక్లపక్షం, శుక్రవారం ఏకాదశి సందర్భంగా అమ్మవారికి భక్తులు కుంకుమపూజలు, లలిత సహస్ర నామాల పారాయణం నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు అమ్మవారికి ఒడిబియ్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో డా.వద్లగట్టు రాజన్న, వోద్నాల శ్రీనివాస్, వోద్నాల లత, స్వాతి, గీత, సంధ్య, అన్నపూర్ణ, భాగ్య, వాణి, రమాదేవి, చంద్రకళ, త్రివేణి, సునీత, అర్చన, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్జీఎఫ్ టేబుల్ టెన్నిస్ ఉమ్మడి జిల్లా స్థాయి పోటీలకు ఎంపిక



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, అక్టోబర్,17 :** పాఠశాల క్రీడా సమాఖ్య జిల్లా స్థాయి టేబుల్ టెన్నిస్ క్రీడా పోటీల్లో ప్రతిభ కనబరిచిన వెల్గటూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయి పోటీల కు ఎంపికైనట్లు ప్రధానోపాధ్యా యులు సిహెచ్. నందయ్య, పిడి రాజ్ కుమార్ లు తెలిపారు. ఎస్జీఎఫ్ క్రీడా పోటీల్లో భాగంగా ఈ నెల 16న మల్యాల లోని ఎస్ఎస్వి ఆల్ఫోర్స్ హై స్కూల్ ఆవరణలో జరిగిన జగిత్యాల జిల్లా స్థాయి పోటీల్లో వెల్గటూర్ విద్యార్థులు గజ్జెల శ్రీవిద్య,బోరె జాశ్విత్,బట్టు గ్రీష్మలు టేబుల్ టెన్నిస్ లో తమ క్రీడా ప్రతిభ కనబరచి ఈనెల 22న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థాయిలో జరిగే పోటీలకు అర్హత సాధించారు.గ్రామీణ ప్రాంతానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులు టేబుల్ టెన్నిస్‌లో రాణించడం అభినందనీ యమన్నారు. ఉపాధ్యాయులు, టేబుల్ టెన్నిస్ ఆర్గనైజేషన్ కన్వీనర్ రాజ మల్లయ్య, అసోసియేషన్ జిల్లా సెక్రెటరీ శ్రీకాంత్, ఎస్ జి ఎఫ్ సెక్రటరీ చక్రధర్ లు ఎంపికైన విద్యార్థులను అభినందిస్తూఇదే స్ఫూర్తితో రాష్ట్ర, జాతీయస్థాయిలో రాణించాలన్నారు.

## మంత్రి సీతక్కను కలిసిన ఎమ్మెల్యే



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17 :** రాష్ట్ర పంచాయితీ రాజ్ శాఖ మంత్రి పీతక్కను శుక్రవారం హైద్రాబాద్లో జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గంలో పూర్తయిన ఈజీఎస్ పనుల బిల్లులను త్వరితగతిన మంజూరు చేయాలని వినతిపత్రం అందించారు.స్పందించిన మంత్రి సీతక్క ఈజీఎస్ బిల్లులు వెంటనే మంజూరు అయ్యేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

## సైబర్ నేరాల పట్ల విద్యార్థులకు అవగాహన



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 17 :** జగిత్యాల ధరూర్ జడ్ పి హెచ్ ఎస్ క్యాంప్ పాఠశాలలో విద్యార్థుల కోసం పోలీస్ శాఖ సైబర్ క్రైమ్ నేరాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సైబర్ క్రైమ్ విభాగం అధికారి మురళి మాట్లాడుతూ విద్యార్థినీ విద్యార్థులు టెక్నాలజీ వినియోగంలో జాగ్రత్తగా ఉండాలని, అపరిచితుల నుండి వచ్చిన ఎలాంటి లింక్ ఓపెన్ చేయకూడదని, ఇంట్లో తల్లిదండ్రుల ఫోన్ వాడేటపుడు జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఒకవేళ ఏదైనా సైబర్ క్రైమ్ జరిగి మన అకౌంట్ నుండి డబ్బులు పోయినట్లైయితే వెంటనే 1930 కు కాల్ చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యాళ్ళ అమర్ నాథ్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీదేవి, శ్రీలత, గంగయ్య, షబానా, ప్రభాకర్, షకీల్, ప్రవీణ్, అనూజ, మనోహర్, కిరణ్, బ్లూ కోట్ సిబ్బంది రాజేందర్, జలీల్ పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**చురకలు, విలేఖరి,వెల్గటూర్, అక్టోబర్ 17 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కొత్తపల్లి సమీపలో రాష్ట్ర రహదారిపై శుక్రవారం రాత్రి బైక్ ను కారు డీకొన్న సంఘటనలో యువకునికి తీవ్రగాయాలు కాగా 108 లో ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందినట్లు తెలిసింది. ప్రమాదానికి గురైన బైక్ నంబర్ తో వివరాలు చెక్ చేయగా బైకం సతీష్ అని తెలుస్తుంది.పోలీసు లు సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు.పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

## రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక



**చురకలు విలేకరి, జగిత్యాల, అక్టోబర్ 17:** స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ జగిత్యాల జిల్లా ఆధ్వర్యంలో జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీలలో జగిత్యాల ఓల్డ్ హైస్కూల్లో పదవ తరగతి చదువుతున్న పి.శివకుమార్ కబడ్డీలో, 9వ తరగతి చదువుతున్న అక్షిత్ బాస్కెట్ బాల్లో ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ సందర్భంగా శుక్రవారం మండల విద్యాధికారి ధరావత్ చంద్రకళ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాస్ పి ఆర్ టి యు టి ఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్షులు బోయిని పెల్లి ఆనంద్ రావు, ఉపాధ్యాయులు సూర్య ప్రకాష్, శ్రీనివాస్, సురేందర్, మల్లికార్జున్, పద్మ, విద్యాదేవి, సంజీవయ్య, అరుణ, రజిని, రాజేష్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీర్పూర్ ఏవోగా బాధ్యతలు స్వీకరించిన తిరుపతి



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 17:** బీర్పూర్ మండల వ్యవసాయ శాఖ అధికారిగా తిరుపతి శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. కరీంనగర్ లో ఏఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన తిరుపతి పదోన్నతిపై బీర్పూర్ మండల వ్యవసాయాధికారిగా నియమితులయ్యారు. శుక్రవారం బాధ్యతలు స్వీకరించిన ఆయనకు మండల వ్యవసాయ శాఖ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన రైతులు సమావేశాన్ని నిర్వహించి వరికోతలపై అవగాహన కల్పించి పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవోలు అయ్యోరి వినోద్, శిరీష, సీఈవో రాజేందర్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## హుండీ లెక్కింపు



**చురకలు విలేకరి, బీర్పూర్, అక్టోబర్ 16:** బీర్పూర్ మండల కేంద్రంలోని శ్రీ లక్ష్మి నర్సింహస్వామి ఆలయ హుండీని శుక్రవారం ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్ ఆధ్వర్యంలో లెక్కించారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం హుండీలో రూ.5,53,403 వచ్చినట్లు తెలిపారు. ఈ హుండీ లెక్కింపులో జిల్లా పరిశీలకులు ఎం. రాజమౌళి, సీనియర్ అసిసెంట్ ఆలువాల శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది శంకర్, బ్యాంకు సిబ్బంది, అర్చకులు వోద్దిపర్తి పెద్ద సంతోష్ కుమార్, చిన్న సంతోష్ కుమార్ మధు కుమార్ ఆచార్యులు, రవీందర్, భక్తులు పాల్గొన్నారు.

# సభ్యత్వ నమోదు పకడ్బందీగా చేపట్టాలి

**చురకలు ప్రతినిధి, జగిత్యాల, అక్టోబర్ 17:** ఎంఐఎం పార్టీ సభ్యత్వ నమోదు పకడ్బందీగా చేపట్టాలని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ అన్నారు. ఎంఐఎం అధినేత జారిష్టర్ అసదుద్దీన్ ఒవైసీ ఆదేశాల మేరకు, ఎంఐఎం ఉమ్మడి జిల్లా ఇంచార్జి యాసర్ అర్బాత్ సూచనల మేరకు శుక్రవారం జగిత్యాలలో ఎంఐఎం సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఎంఐఎం కరీంనగర్ అధ్యక్షుడు సయ్యద్ గులాం అహ్మద్ హుస్సేన్ పరిశీలించారు. స్థానిక ఎంఐఎం పార్టీ నాయకులతో పార్టీ



సభ్యత్వ నమోదు అంశాలను, చర్చించి, వివరాలను అడిగి తెలుసుకున్నారు. వర్గ విభేదాలకు తావు లేకుండా కలిసికట్టుగా సభ్యత నమోదు కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జగిత్యాల నాయకులకు దిశా నిర్దేశం చేశారు. సభ్యత్వ నమోదు పూర్తయ్యాక త్వరలో ఎంఐఎం పార్టీ జగిత్యాల పట్టణ కమిటీని ఎన్నుకుంటామని తెలిపారు. సభ్యత్వ నమోదుకు సంబంధించిన అంశాన్ని ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఒవైసీకి, ఇంచార్జ్ యాసర్ అర్ఫాత్ కు ఫోన్ ద్వారా సమాచారం అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సుమేర్ ఆజాద్, ఫజల్ బేగ్, రజీ ఉద్దీన్, ఆమెర్, ఇలియాజ్, రెహాన్, వాజిద్,ఫయాజ్ అలీ, ఇక్రమ్, తాసిఫ్, ఆయన్, సోహైల్, చాంద్, ఘనీ రహ్మాన్, హుస్సేన్, అసెఫ్, షోయబ్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ బంద్‌ను విజవంతం చేయండి

**చురకలు విలేఖరి హుజూరాబాద్, అక్టోబర్, 17:** రాజ్యాంగం భద్రత తో స్థానిక విద్య ఉద్యోగ 42% బీసీ రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్రం బంద్ జయప్రదం చేయాలని అన్ని వర్గాలకు వ్యాపారస్తులకు విద్యాసంస్థలకు యజమానులందరూ ఈనెల 18వ తేదీ రోజున బంద్ కు అందరూ సహకరించాలని తెలంగాణ బిసి ఎస్సి ఎస్టి మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మొహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ విజ్ఞప్తి చేశారు.ఈనెల 18వ తేదీ బంద్ కు అన్ని రాజకీయ పార్టీలు అన్ని ప్రజా సంఘాలు కుల సంఘాలు అన్ని వర్గాల ప్రజలందరూ పూర్తిగా



బంద్ కు అందరు సహకరించాలి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం బీసీ వర్గాలలో ఉన్న వారి యొక్క సర్వే కమిషన్ ద్వారా జరిపించి బీసీ వర్గాలలో చాలామంది వెనుకబడి ఉన్నారని వారందరినీ 42 శాతం రిజర్వేషన్లను అమలు చేస్తే బీసీ వర్గాలలో ఉన్నవారు అభివృద్ధి చెందుతారని ఉద్దేశ్యముతో రాష్ట్ర ప్రభుత్వం ఒక బీసీ కమిషన్ ని నియమించి ఆ కమిషన్ ద్వారా తెలంగాణ రాష్ట్రం అంతట సర్వే జపించి బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించినట్టయితే వారు అభివృద్ధి చెందుతారని ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం గత అసెంబ్లీ సమావేశంలో బిల్లును ప్రవేశపెట్టి అన్ని రాజకీయ పార్టీలు బిల్లును 42 శాతం అమలుపరుస్తూ అందరూ కలిసి తీర్మానాన్ని ఆమోదం పరిచినారు ఆమోదం పరిచిన బిల్లును 42 శాతంను రాష్ట్ర గవర్నర్కు పంపించడం జరిగింది కనుక తెలంగాణ రాష్ట్రంలో బీసీ వర్గాలకు 42 శాతం రిజర్వేషన్లు వెంటనే అమలుపరిచి వర్గాలు చెందినవారు బాగుపడడానికి అందరూ అన్ని వర్గాలకు చెందిన వారు సహకరించాలని ఈ నెల 18 వ తేదీ రోజున బంద్ కు అన్ని వర్గాలు ప్రజలు ప్రజా సంఘాలు సహకరించి బంద్ తెలంగాణ రాష్ట్రం విజయవంతం అయినట్టు చూడాలని తెలంగాణ బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మహమ్మద్ ముజాహిద్ హుస్సేన్ ప్రజలకు పిలుపు ఇచ్చారు

# ఇందిరమ్మ ఇల్లు - పేదల ఇంటి కలను నెరవేర్చే పథకం

చురకలు ప్రతినిధికమాన్ పూర్ అక్టోబర్ 17. ఇల్లు లేని వారికి ఆశా జ్యోతిగా నిలుస్తున్న మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కి ఇందిరమ్మ ధన్య వాదాలు తెలిపారు. రామగిరి మండలం కల్వచర్ల గ్రామంలో జరిగిన ఇందిరమ్మ ఇల్లు లబ్ధిదారులు 15మంది నిర్వహించిన ఇంటికి భూమి పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ జడ్పిటిసి గంట వెంకట రమణారెడ్డి మరియు అర్జీ త్రి ఏరియా ఐఎన్టీయూసీ సోషల్ మీడియా ఇంచార్జ్ మేకల మారుతి యాదవ్. అనంతరము మాట్లాడుతూ పేదల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు పథకం ద్వారా అనేక మంది నిరుపేదలకు ఇంటి కల నెరవేరుతోంది. ప్రభుత్వమే



ఇల్లు కట్టేందుకు డబ్బు ఇచ్చి వారికీ భరోసా ఉండేలా చేస్తోంది. ఈ పథకం వల్ల పేదలు తలదాచుకునే ఓ ఇంటిని కలిగి, గౌరవంగా జీవించగలుతారు. ఈ పథకాన్ని గ్రామగ్రామాన అమలు చేయడంలో రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు ఎంతో శ్రమిస్తున్నారు. పేదల అవసరాలను అర్థం చేసుకుని, వారి కలలను నెరవేర్చే విధంగా నిధులు మంజూరు చేయించడంలో ఆయన ప్రత్యేకంగా కృషి చేస్తున్నారు. లబ్ధిదారుల తరపునా వారికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. ఇల్లు కల మాత్రమే కాదు జీవితం మార్చే ఆస్తి అన్నదానికి మంత్రివర్యులు శ్రీధర్ బాబు గారు మార్గదర్శకంగా నిలిచారు. ఇది రాష్ట్ర ప్రభుత్వం పేదల పట్ల చూపుతున్న నమ్మకానికి నిదర్శనం అని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామ యూత్ ప్రెసిడెంట్ రెండ్ల క్రిష్ణమూర్తి, సీనియర్ నాయకులు వేముల వెంకటేశం మరియు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# యూత్ కాంగ్రెస్ నాయకుని వేడుకల్లో పాల్గొన్న నాయకులు

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ అక్టోబర్ 17.** కమాన్ పూర్ మండల యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొంతం నిరంజన్ నిశ్చితార్థం వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు..కమాన్ పూర్ మండలం యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు



కొంతం నిరంజన్– ం ్ వ ు య నిశ్చితార్థంలో లో పెద్దపల్లి జిల్లా యూత్ కాంగ్రెస్ నా య ్ ు క ్ ు ల ు యూసుఫ్ లల్లూకమాన్ పూర్ యూత్ కాంగ్రెస్ నాయకులు నల్లెల్లి శంకర్, దాసరి రాజేష్, కామెర నరేష్, మద్ది సాయి కుమార్ తదితరులు పాల్గొని ఆశీర్వదించారు. అలాగే శుభాకాంక్షలు తెలియజేశారు.